విశాలాంధ్ర కృష్ణా జిల్లా

మాజీ ఎంపీ కేపీ రెడ్డయ్య సంతాప సభ

విశాలాంధ్ర-మచిలీపట్నం : పేదల మనసెరిగిన మనిషి, మహోన్నత వ్యక్తి కోలుసు పెద్ద రెడ్డయ్య మన మధ్య లేకపోవడం జీర్ణించుకోలేని విషయమని కృష్ణాజిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రొండి కృష్ణ యాదవ్, అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ బోర్ర విటల్‌రావులు అన్నారు. స్థానిక బందరు నియోజకవర్గం యాదవ సేవా సంఘం కార్యాలయంలో గురువారం మాజీ ఎంపీ కొలుసు పెద్దరెడ్డయ్య సంతాప సభను సంఘ అధ్యక్షులు పల్లపాటి వెంకట్రావు (చిన్నబాబు) ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్డయ్య ఎంపీగా జిల్లాకి ఎన్నో అభివృద్ధి పనులు చేశారని, ముఖ్యంగా పేద కుటుంబాల వారు ఆపదలో ఉన్నారంటే ముందుండి మరి సహాయ సహకారాలు అందించడంలో ఆయనకి అంది వేసిన చేయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నాలి మాధవ, బొర్ర శ్రీనివాసరావు, వీర్ల నరసింహారావు, పచ్చిగోళ్ళ వసంత్,గౌరిపర్తి రాము, దేవనబోయిన కృష్ణారావు, బోయిన వెంకటేశ్వర్లు, యంపరాల సత్యనారాయణ, బచ్చుల రాజేష్, నాగనబోయిన రవి, డొక్కు నందకుమార్, డొక్కు తాతారావు, బోయిన గంగరాజు, కొణతం వీర నాగేశ్వరరావు, బచ్చుల శివ, బచ్చుల గోవిందు, సంగ్రం సూర్యప్రకాశరావు, నెరుసు బాలరాజు, బచ్చుల రమేష్, తిరుమలరావు, బచ్చుల హరి, పల్లపాటి శివ, కారుమూరి నాగేశ్వరరావు, బోయిన రమేష్, గౌరిపర్తి పవన్‌కుమార్, బొజ్జల విష్ణు, దేవనబోయిన శివ, ఆళ్ల దుర్గారావు, జొన్నలగడ్డ భీమరాజు, జొన్నలగడ్డ సోమేశ్వరరావు పాల్గొన్నారు.

ఇంటిపై ఎర్రజెండా ఎగురవేసిన ధైర్యశాలి కమలమ్మ

సీపీఐ గన్నవరం నియోజకవర్గ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు

విశాలాంధ్ర-గన్నవరం : కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ కమినేని రామచంద్రావు సతీమణి కామినేని కమలమ్మ తుదిశ్వాస వీడిచే వరకు ఎర్రజెండా జెండా బాటలో నడిచారని సీపీఐ గన్నవరం నియోజకవర్గ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు అన్నారు. గన్నవరం సొసైటీపేటలోని స్వగృహంలో పెద్దకర్మలో ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాసుదేవరావు మాట్లాడుతూ ఆమె భర్త చంద్రం ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో పనిచేసినప్పుడు ఆయనకు బాసటగా నిలిచారని, చంద్రం ఏడాది పాటు జైలులో ఉన్నప్పుడు మొక్కవోని ధైర్యంతో నిలబడి కుటుంబసభ్యులతో పాటు పిల్లలని జాగ్రత్తగా చూసుకొని, పార్టీ కార్యక్రమాలు ఉద్యమంలో పాల్గొనేవారని అన్నారు. దీపావళి రోజున చింతపల్లి పాపారావును కాల్చి చంపినప్పుడు అందుకు ఆమె పండగను జరుపుకోకుండా నిరసన తెలిపారని, కమ్యూనిస్టు ఉద్యమం బంగారు లాంటి నాయకులను కోల్పోయిందని కన్నీరు పెట్టారు. 1944లో ఆల్ ఇండియా రైతు సంఘం మహాసభకు మహిళ వలంటీర్‌గా డాక్టర్ అచ్చంబాంభతో పనిచేశారని గుర్తు చేశారు. కమ్యూనిస్టు పార్టీపై నిర్బంధం విధించిన రోజులలో గన్నవరంలో ఉన్న ఆమె ఇంటిని పోలీసులు వచ్చి సోదాలు చేసినప్పుడు బెదిరిపోకుండా మేము కమ్యూనిస్టులం అని ధైర్యంగా చెప్పారని వాసుదేవరావు అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమ నేతలు ఏకే గోపాలన్, పుచ్చలపల్లి సుందరయ్య వంటి నేతలు చెప్పిన మాటలను తూచా తప్పకుండా ఆచరించేవారని, పాత గన్నవరంలో ఉండగా నిర్బంధాలు, లెక్కచేయకుండా ఇంటిపై ఎర్రజెండా ఎగురవేసిన ధైర్యశాలి కమలమ్మ అన్నారు. ఆమె సాధారణ పార్టీ వివాహం చేసుకోని, కుటంబంలో ఇద్దరి పిల్లలకు సాధారణంగానే పార్టీ వివాహం చేశారని గుర్తు చేశారు. ఎర్రజెండా ఉంటేనే పేదలు మధ్యతరగతి ప్రజలు, రైతులు, కార్మికుల జీవితాలలో వెలుగు ఉంటుందని ఆమె ప్రగాఢంగా విశ్వసించేవారని అన్నారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ నాయకులు పెద్దు నిర్మల, అనిత, పెద్దు జాన్సీ, కటవరపు విజయరావు, కుమారులు కామినేని రమేష్, మురళి, శ్రీనివాసరావు, వెంకట కృష్ణారావు, టీడీపీ నాయకులు పి మాగంటిబాబు పట్టాభి, సీపీఎం నాయకులు సిహెచ్ బాబూరావు, మధు, వై నరసింహారావు తదితరులు ఉన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కోడూరు : స్వతంత్రపురంలో ఉప్పలపాటి శ్రీనివాసరావుకు చెందిన పూరిళ్ళు ఇటీవల అగ్నికి కాలిపోయాయి. ఈ ప్రమాదంలో పూరిళ్ళు, వస్తు సామాన్లు, పూర్తిగా కాలిపోగా వారి కుటుంబ సభ్యులు కట్టుబట్టలతో ప్రాణాలతో బయట పడ్డారు. సర్వం కోల్పోయిన వారిని కోడూరు వాసవి కపుల్స్ క్లబ్ వారు గురువారం బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలు, వస్త్రాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో వాసవి కపుల్స్ క్లబ్ ప్రెసిడెంట్ దేసు మల్లిఖార్జునరావు, సెక్రటరీ అరవపల్లి బుజ్జి, ట్రేజరు కోడూరు సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌కు చార్జ్ మెమో !

విశాలాంధ్ర-పెడన : ఇంటర్మీడియట్ విద్యాకమిషనర్ శేషగిరి బాబు పెడన పట్టణంలో బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.బి.సాల్మన్‌రాజుకు చార్జ్ మెమో ఇచ్చారు. ఇటీవల ఈ కళాశాలలో ఎటువంటి అనుమతులు లేకుండా పెద్ద పెద్ద చెట్లు నరికి వేత పట్టణంలో తీవ్ర కలకలం రేపింది. విమర్శలు వెల్లువవడంతో కళాశాలకు వెళ్లి తగిన విచారణ చేసి నివేదిక పంపాల్సిందిగా కృష్ణాజిల్లా వృత్తి విద్యాధికారి బొడ్డు ప్రసాద్‌ను కమిషనర్ ఆదేశించారు. ఆదేశాల మేరకు ప్రసాద్ కళాశాలకు వచ్చి విచారణ జరిపి నివేదిక పంపారు. ఆ నివేదిక ఆధారంగా ప్రిన్సిపల్ సాల్మన్ రాజుకు ఇంటర్మీడియట్ విద్యాకమిషనర్ ఛార్జ్‌మెమో జారీ చేశారు. ఛార్జ్ మెమో అందిన 10 రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశించి ఇవ్వకపోతే చర్యలు తీసుకుంటామని ప్రిన్సిపాల్‌ను కమిషనర్ హెచ్చరించారు.

రుణాలు వెంటనే మంజూరుచేయాలి : ఎంపీడీవో శేషగిరిరావు

విశాలాంధ్ర-ఉంగుటూరు : ఉంగుటూరు మండలంలోని వెలుగు ఏపీఎం వి.ఓ లు బుక్ కీపర్లు వారితో స్త్రీ శక్తి భవనం మీటింగ్ హాలులో సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ జి.ఎస్‌వి శేషగిరిరావు మాట్లాడుతూ జగనన్న కాలనీలో మండలంలోని ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణానికి ఇంకను ఎవరైనా మిగిలిపోతే రుణాలు మంజూరుచేయాలని, ఉగాది లోపు నిర్మాణం పూర్తి చేయాన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జిఎస్‌వి శేషగిరిరావు, ఈఓపీఆర్‌డీ అమీర్ బాష, ఏపీఎం సాంబశివరావు, వీఓలు, బుక్ కీపర్లు పాల్గొన్నారు.

రికార్డు స్థాయిలో రూ.23 కోట్ల ఆదాయం

డీఎంను ఆదర్శంగా తీసుకోవాలి : ఆర్టీసీ ఎండీ తిరుమలరావు

విశాలాంధ్ర-అవనిగడ్డ : రికార్డు స్థాయిలో కనివిని ఎరుగని రీతిలో ఈ నెల 18వ తేది ఆర్టీసీ ఆదాయం రూ.23 కోట్లు వచ్చిందని ఏపీఎస్ ఆర్టీసీ రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు అన్నారు. గురువారం ఆర్టీసీ డిపో , డీఎం కార్యాలయాన్ని సందర్శించి పరిశీలించారు. డిపో ఆవరణలో సెక్యూరిటీ గార్డ్‌లకు నూతనంగా నిర్మించిన విశ్రాంతి భవనాన్ని ఆయన ప్రారంభించి సూచనలు చేశారు. డీఎం హనుమంతరావు నుండి వివరాలు తెలుసుకోని, కార్మికులను ప్రోత్సహించే చర్యలలో భాగంగా తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. డిపో ఆదాయాన్ని పెంచే విషయంలో డీఎం హనుమంతరావు చేస్తున్న కృషిని అభినందించారు. డీఎంను ఆదర్శంగా తీసుకుని డిపో ఆదాయానికి కృషి చేయలన్నారు. డిపోలో మొక్కలు నాటి నీరు పోసి మొక్కను పెంచి పోషించే బాధ్యతను కార్మికులకు అప్పజెప్పారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ప్రయాణీలకు ఆర్టీసీ ఎంతో రాయతీలను అందిస్తుందని సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని రానుపోనూ ఒకేసారి టికెట్ తీసుకుంటే 5 శాతం వరకు రాయితీ కల్పించిందని రాయితీని వినియోగించుకున్నారని, గతంలో ఎన్నడూ లేని విధంగా 17వ తేది రూ.19 కోట్ల ఆదాయం వస్తే 18వ తేది రికార్డు స్థాయిలో రూ.23 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. సాధారణ రోజుల్లో రూ.15 కోట్ల నుండి రూ.17 కోట్లు మాత్రమే వస్తుందని ప్రజలు ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఆదరించారని ఈ సందర్భంగా ప్రయాణికులకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన సర్వీసులు ఏమైనా ఉన్నాయా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆక్యుపెన్సీ ఉంటూ నడపగలం అని చెప్పారు. అవనిగడ్డ డిపోలో కె.యం.పి.ఎల్, ఆక్యుపెన్సీ వచ్చే డ్రైవర్లు, కండెక్టర్లకు ప్రతి నెల బోర్డ్‌పై పేర్లు ఏర్పాటు చేసి ఉత్తేజపరచడంలో డీఎం. హనుమంతరావు చేస్తున్న కృషి చెప్పలేనిదని అన్నారు. ఆయన వెంట ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బ్రహ్మానందరెడ్డి, వెంకటేశ్వరరావు, గద్దె నాగేశ్వరరావు, ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీకి ఆదాయం చేకూర్చుతున్న డైవర్‌లను, రండెక్టర్‌లను అభినందించారు.

అక్రమ సంబంధమే హత్యకు కారణం

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఈ నెల 16 వతేదిన అవనిగడ్డలో జరిగిన హత్య అక్రమ సంబంధమే కారణమని డి.ఎస్పీ మహబూబ్ భాష వివరించారు. గురువారం పోలీస్ స్టేషన్‌లో డి.ఎస్పీ విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ పి.జాషువ ఉత్తర్వుల మేరకు నాలుగు బృందాలుగా ఏర్పడి కేసును అన్ని కోనాలలో ధర్యాప్తు చేసి 19 వ తేదిన రాబడిన సమాచార మేరకు అవనిగడ్డ, చల్లపల్లి సి.ఐ లైన శ్రీనివాస్, రవికుమార్ లు మధ్యవర్తుల సమక్షంలో మండల పరిధిలోని పులిగడ్డలో పల్లిపాలెం రోడ్డులో కరకట్ట క్రింద ముద్దాయి అయిన యడం నాగయ్య, ఊర్పాపు నాగయ్య, కత్తులోడు ను అరస్ట్ చేసి హాజరు పరచడం జరిగినది అన్నారు. 10 సంవత్సరాల క్రితం నాగయ్య అవనిగడ్డలో ఉంటున్న ఒక మహిళతో పరిచయం ఏర్పాడి, ఆమెతో సహజీవనం చేస్తున్నట్లు ఆ సమయంలో ముద్దాయి ఆ మహిళను గాయపరచగా, పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయగా, ఆ మహిళ మృతుడు మేడికొండ అనీల్(వంద) అను వ్యక్తి సహకరించినట్లు మహిళతో ముద్దాయి దూరం అవ్వడానికి, జైలుకు వెళ్ళడానికి కారణం అయ్యాడని మృతుడిని ఎలాగైనా చంపాలని కక్ష పెంచుకుని ఈ నెల 16 వ తేదీ అవనిగడ్డ మామిడి తోటలో ఉన్న మృతుడు అనీల్ ను కర్ర తీసుకుని ఇష్ట వచ్చినట్లు కొట్టి చనిపోయాడుఅనుకుని అక్కడ నుండి పారిపోవడం జరిగిందని వివరించారు. ముద్దాయిని త్వరితగతిలో పట్టుకోవాడానికి సహకరించిన సిబ్బందికి ఎస్పీ జాషువ అభినందనలు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో ఇనార్జ్ ఎస్.ఐ సుబ్రహ్మణ్యం, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

ఆర్టీసీలో మెరుగైన సౌకర్యాలు: వీసీ

విశాలాంధ్ర-మచిలీపట్నం : ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో ఆర్టీసీ ఎప్పుడూ ముందుంటుందని ఆర్టీసీ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు అన్నారు. గురువారం ఆయన మచిలీపట్నం ఆర్టీసీ డిపోను సందర్శించారు. డిపో ప్రాంగణాన్ని పరిశీలించి ఆవరణలో మొక్కలు నాటారు. డిస్పెన్సరీ సందర్శించారు. ఆర్టీసీ కార్యకలాపాలను మేనేజర్ పెద్దిరాజులు ఎండీకి వివరించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడారు. సంక్షేమ కార్యక్రమాలు అడిగి తెలుసుకున్నారు. డిపో ఆదాయాన్ని పెంచే విషయంలో తీసుకుంటున్న చర్యలు గురించి ఆరా తీశారు. మచిలీపట్నం డిపోను రూ.3.50 కోట్లతో విస్తరణ, అభివృద్ధి పనులు చేపట్టినట్లు ద్వారకా తిరుమలరావు తెలిపారు. ప్రాంగణంలో ఉద్యోగుల నివాసాలు వాడుకలోకి తేవాలని ఆలోచిస్తున్నామన్నారు. కోవిడ్ కారణంగా నిలిచిన డిపో, ప్లాట్‌ఫాంల విస్తరణ పనులు మార్చి ఆఖరు నాటికి పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించామన్నారు. డిస్పెన్సరీని రోగులకు, వైద్య సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా మారుస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ స్థలాలు ప్రైమ్ లొకేషన్స్ ఉన్నాయని, వాటిని పరిరక్షించుకుంటూ, దీర్ఘకాలిక లీజులకు ఇవ్వడం ద్వారా, ఆర్టీసీ ఆదాయాన్ని పెంచుతామన్నారు. అంతిమంగా ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాల కల్పనే లక్ష్యమని తెలిపారు. సంక్రాంతి పండగకు ఆర్టీసీ ప్రజలు ఆదరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. 2020 జనవరి 1 నుంచి ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనమైనందున వివిధ ప్రభుత్వ శాఖల మాదిరిగా ఆర్టీసీ ఉద్యోగులకు కూడా కారుణ్యనియామకాలు వర్తిస్తాయా? అన్న విలేకరుల ప్రశ్నకు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులకు కారుణ్య నియామకాలు చేస్తున్నామని, 45 రోజులుగా 332 మందికి కారుణ్య నియామకాలు చేపట్టినట్లు ఆయన వివరించారు. ఆర్టీసీ ఈడీలు కె.బ్రహ్మానందరెడ్డి, గిడుగు వెంకటేశ్వరరావు, జిల్లా ప్రజా రవాణా అధికారి గద్దె నాగేశ్వరరావు, ఈఈ రాజశేఖర్, డీఈ జగదీశ్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ అప్పారావు, డా॥ విజయ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఈవీ ఛార్జింగ్, మినీ గ్యాస్ సిలిండర్లు

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం: వినియోగదారులకు అందుబాటులోకి ఈవీ ఛార్జింగ్, మినీ గ్యాస్ సిలిండర్లు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి. అనిల్ కుమార్ తెలిపారు. కొండపల్లి లోని ఇండియన్ ఆయిల్ టెర్మినల్ నందు ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన వివిధ సర్వీసుల గురించి వివరించేందుకు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ లో రిటైల్ విభాగంలో ఇండియన్ ఆయిల్ మార్కెట్ లీడర్ గా నిలిచిందని, ఇక్కడ పెట్రోలు విభాగంలో 34.2% మరియు డీజిల్ విభాగంలో 40% వాటాను సొంతం చేసుకుందని తెలిపారు. గత మూడు సంవత్సరాలలో ఇండియన్ ఆయిల్ 473 రిటైల్ అవుట్లెట్లను సోలరైజ్ చేసిందని, దేశంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న ఈ- మొబిలిటీ ధోరణికి అనుగుణంగా 138 ఈవీ చార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ సంవత్సరంలో మరో 200 ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నట్లు కూడా తెలిపారు. గృహ ఎల్పీజీ వ్యాపారంలో ఇండియన్ ఆయిల్ మార్కెట్ వాటా దాదాపుగా 34.6% ఉందని పేర్కొన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ లో ఎల్పిజి వినియోగదారుల సంఖ్య 1.5 కోట్లు కాగా అందులో 51.5 లక్షల మంది ఇండియన్ ఎల్పిజి నే వాడుతున్నారని తెలిపారు. ప్రత్యేకంగా నగరాలు, పట్టణాలలో వలస ప్రజల కోసం ప్రత్యేకంగా ఐదు కేజీల పరిమాణంలో మినీ కుకింగ్ గ్యాస్ సిలిండర్ ను ప్రవేశపెట్టామని, మరీ ముఖ్యంగా స్థానిక చిరునామాలేని వారికి ఇది ఉపయోగకరంగా ఉందని, ఇవి ఇండియన్ ఆయిల్ రిటైల్ అవుట్ లెట్‌లలో, ఎంపిక చేసిన సూపర్ మార్కెట్లో లభ్యమవుతుందని తెలిపారు. అనంతరం టెర్మినల్ లోని పెట్రోల్ డీజిల్ స్టోరేజ్ ట్యాంకుల వద్ద ప్రమాదాలు జరిగినప్పుడు ఏ విధంగా నివారణ చర్యలు తీసుకుంటారో మాక్ డ్రిల్ ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో టెర్మినల్ చీఫ్ మేనేజర్ సాగర్, కార్పొరేట్ కమ్యూనికేషన్ చీఫ్ మేనేజర్ కే మురళి, టెర్మినల్ లోని ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

40 ఏళ్లు దాటిన డ్రైవర్లు తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : 34వ రహదారి భద్రత వారోత్సవాలు గురువారం నాటికి రెండో రోజు చేరింది. కృష్ణా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రత వారోత్సవాలు సిరి కళ్యాణమండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి పి సీతాపతి రావు పాల్గొని, మాట్లాడుతూ మచిలీపట్నంలో విద్యాసంస్థల బస్సుల డ్రైవర్లకు డాక్టర్ల పర్యవేక్షణలో ఉచిత కంటి పరీక్షలకు 200 మందికి చేశారని, వారిలో పది మందికి కంటి లోపాలను కనుగొని చికిత్స విధానం తెలియజేశామన్నారు. 40 సంవత్సరాలు పైబడిన డ్రైవర్స్ అందరూ తప్పకుండా విధిగా కంటి పరీక్షలు చేపించుకోవాలి అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమమునకు , కె రమేష్ బాబు, డీఎస్పీ, డా.శిరీష, డా.డి దివ్య రవళి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎమ్ డీ ఎల్ సిద్ధిక్, బి యస్ యస్ నాయక్, డి సోనీ ప్రియ తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ-మచిలీపట్నంకు రాత్రి 9 గంటలకు ఆర్టీసీ బస్సు

విశాలాంధ్ర-మచిలీపట్నం : మాజీ మంత్రి పేర్ని నాని, మచిలీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ పెద్దిరాజులకు కృష్ణాజిల్లా బీ.సీ సంక్షేమ సంఘం తరపున ధన్యవాదాలు తెలిపారు. గురువారం స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్‌ని బీ.సీ సంఘ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా బీ.సీ సంఘం జిల్లా అధ్యక్షులు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాత్రి 8 గంటల తర్వాత గుడివాడ నుంచి మచిలీపట్నం రావడానికి గతంలో బస్సు సౌకర్యం లేదన్నారు. దీనివల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడేవారని తెలిపారు. వినతిపై తక్షణమే స్పందించి ప్రయాణికుల ఇబ్బంది దృష్ట్యా రాత్రి 9 గంటల సమయంలో గుడివాడ నుంచి మచిలీపట్నంకు మరొక బస్సు ఏర్పాటు చేయడం పట్ల మాజీ మంత్రి పేర్ని నాని, డిపో మేనేజర్‌లకు, సుబ్రమణ్యం కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బీ.సీ నాయకులు డిపో మేనేజర్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ పట్టణాధ్యక్షులు తోట బాబు, వేముల బుజ్జి, చేబోయిన కోటేశ్వరరావు, విశ్వనాధపల్లి సుబ్రహ్మణ్యం, జన్ను గోవిందు, పుట్టి రాజేశేఖర్, బోయిన రమేష్, ఎం. పవన్, పోలగాని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నేటి యువత వేమన్నను ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : నేటి యువత వేమన్నను ఆదర్శంగా తీసుకోవాలని గ్రేడ్ 1 గ్రంథాలయ అధికారి జె. ప్రభుదాస్ అన్నారు. గురువారం వేమన్న పద్యాల రచయిత యోగి వేమన్న జయంతి ఉత్సవాలలో భాగంగా వేమన్న చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ అభ్యర్థులు, పాఠకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీలలో మొవ్వ డిగ్రీ కళాశాలకు మూడవ స్థానం

విశాలాంధ్ర-కూచిపూడి : 2022 నవంబర్‌లో జిల్లా ఎయిడ్స్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ యూనిట్ (డి.ఏ.పి.సి.యు) ఆధ్వర్యంలో నిర్వహించిన హెచ్.ఐ.వి-ఎయిడ్స్ పై పైకి నిర్వహించిన క్విజ్ పోటీలలో మొవ్వ వి ఎస్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు మూడో స్థానంలో నిలిచి రూ.3 వేల బహుమతి పొందారని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాధవి గురువారం విలేకరులకు తెలిపారు. ఆ కళాశాలలో3వ సంవత్సరం బీకాం (సి ఎ) విద్యార్థినిపి. మాధవి, మూడవ సంవత్సరం బిఎస్సి (బి జెడ్ సి) విద్యార్థినిపి. వాణిక్విజ్ పోటీలో పాల్గొన్నారని వివరించారు. విజయవాడలోని ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ కళాశాలలో గురువారంజరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీ రావు, ఆంధ్రప్రదేశ్ తెలుగు అధికారభాష సంఘ అధ్యక్షులు డాక్టర్ పి వి విజయ్ బాబు సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి బహుమతులు అందజేశారు తెలిపారు. ఆ విద్యార్థులను కళాశాలలో అధ్యాపక, అధ్యాపకేతర, విద్యార్థి బృందాలు అభినందించారు.

మరుభూమి లేక ఇక్కట్లు!

విశాలాంధ్ర-పమిడిముక్కల: ఎస్సీ కాలనీలో ఎవరు మరణించినా అంత్యక్రియలకు మరుభూమి లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నామని ఎటు దారి లేక మృతదేహాలను రోడ్డు పక్కనే ఖననం చేస్తున్నామని పైడికొండల పాలెంకు చెందిన రాచూరి కోటేశ్వరరావు తెలిపారు. ఈ కాలనీలో సుమారు 100కు పైగా కుటుంబాలు ఉండగా స్మశాన భూమి లేక మేడూరు డొంక రోడ్డు పక్కనే పంట బోది ఒడ్డున మృతదేహాలను ఖననం చేస్తున్నామని తెలిపారు. గత ఎమ్మెల్యే డీవైదాస్ శ్మశాన భూమి కోసం సర్వే చేయించారని, కానీ అది అమలు చేయలేన్నారు. ఇటీవల ప్రభుత్వం ఎస్సీ కాలనీ వాసులకు శ్మశాన భూమికి సర్వే చేసి ఆ భూమి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కానీ అధికారులలో కదలికలేదు పైడికొండల పాలెంకు చెందిన ఒక రైతు తన 90 సెంట్లు భూమిని ప్రభుత్వం రేటుకి స్థానిక రెవెన్యూ కార్యాలయానికి ఆ భూమిని అప్పచెప్పారు. అమ్ముకున్న భూమికి సొమ్ము రాక పంట వేసుకొక బీడుగా మారిందని పదేళ్లుగా రెవిన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నానని ఆయన తెలిపారు. కృష్ణాపురం అయినంపూడి గ్రామాల్లో వర్షాకాలం వంటబోధనలో నీరు ఉండడంతో ఖననం చేసేందుకు నానా అవస్థలు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి ఎస్సీ కాలనీ వాసులకు శ్మశాన వాటిక సమకూర్చాలని వారు కోరుతున్నారు.

ఎన్టీఆర్ వర్ధంతిలో అల్లర్లు సిగ్గుచేటు : రావి

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడలో జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలను చెడగొట్టేందుకు పెయిడ్ ఆర్టిస్టులతో కొడాలి నాని కవ్వింపు చర్యలకు పాల్పడడం అతని నీచస్థితికి నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కొడాలి నాని ఒక పక్క జూనియర్, మరోపక్క సీనియర్ ఎన్టీఆర్‌లను, వంగవీటి రంగాలను అవసరమైనప్పుడు వారి ఫోటోలతో మళ్ళీ ప్రజలను మాయచేసేందుకు సిద్ధమైయదాని విమర్శించారు. ప్రజల సమస్యలు గాలికి వదిలి, జేబు నింపుకుంటున్న కొడాలి నానికి చావు దెబ్బ తప్పదని హెచ్చరించారు. ఆయన అరాచకాలకు కొమ్ముకాస్తున్న వ్యవస్థలు, ఎన్నికల తర్వాత సమాధానం చెప్పుకోక తప్పదన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకుల పాల్గొన్నారు.

వేమన శతకాలతో సమాజం జాగృతం

అధికార భాషా సంఘం అధ్యక్షులు విజయబాబు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : తేటతెలుగు పదాలతో సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో శతకాల ద్వారా సమాజాన్ని జాగ్రుతం చేశారని అధికార భాషా సంఘం అధ్యక్షులు పీ.విజయబాబు అన్నారు. రాష్ట్ర అధికార భాషా సంఘం ఆధ్వర్యంలో గురువారం ప్రజాకవి యోగి వేమన జయంతి సందర్భంగా స్థానిక ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి అధికార భాషా సంఘం అధ్యక్షులు పీ.విజయబాబు ముఖ్య అతిధిగా హాజరై జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావుతో కలిసి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ వేమన పద్యాలు సామాజిక చైతన్యానికి నిదర్శనమన్నారు. ప్రముఖ పాత్రికేయుడు నార్ల వెంకటేశ్వం రావు చేత యోగి వేమన జీవిత చరిత్రను రాయించి కేంద్ర సాహిత్య అకాడమి 14 భాషల్లో అనువదింపజేయడం జరిగిందని ఆంగ్ల ఐరోపా భాషలన్నిటిలోను ద్రావిడ భాషల్లోను వేమన పద్యాలు అనువదించడినట్లు తెలిపారు. తెలుగు బాషలోని ఏ కవికి ఇంతటి గౌరవం లభించలేదన్నారు. కలెక్టర్ మట్లాడుతూ 17వ శతాబ్ధం నాటి వేమన రచనలను, పద్యాలను 20వ శతాబ్దంలో కూడా స్మరించుకుంటున్నామంటే వాటికి ఉన్న విలువలను నేటి తరం గుర్తుంచుకోవాలన్నారు. ప్రజాకవి, సంఘ సంస్కర్త యోగి వేమన రచించిన పద్యాలు సామాజిక చైతన్యానికి ఎంతో దోహదపడటంతో పాటు సామాజిక చైతన్యాన్ని తీసుకువచ్చాయన్నారు. వేమన రచించిన ఒక్కొక్క పద్యం ఒక్కొక్క గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు. నాలుగు పంక్తుల్లో రచించిన పద్యంలో పూర్తి సారాంశాన్ని వివరణను నీతిని బోధిస్తాయని తెలిపారు. వేదాంత సారాన్ని చిన్న పద్యంలో పొందుపర్చిన వేమన పద్యాన్ని ప్రతి రోజు కనీసం ఒక పద్యాన్ని పఠనం చేయాలని సూచించారు. అనంతరం వేమన శతకంపై నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ బహుమతిగా రూ.10 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.6 వేలు, తృతీయ బహుమతిగా రూ.4 వేలను కలెక్టర్ తన వ్యక్తిగతంగా అందించి విద్యార్థులను ప్రోత్సహించారు. ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు వేమన శతకం పుస్తకాలు, ప్రశంసా పత్రాలను భాషా సంఘం విజయబాబు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ కళాశాల ప్రిన్సిపల్ కే.భాగ్యలక్ష్మి, ఏపీ ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వీవీ.కృష్ణంరాజు, అధికార భాషా సంఘం సభ్యులు జీ.రామచంద్రరెడ్డి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నీరు పారిశుద్ధ్య కమిటీ అవగాహన

విశాలాంధ్ర-ఉంగుటూరు : గ్రామ కార్యాచరణ ప్రణాళిక తయారీలో నీరు పారిశుద్ధ్య కమిటీ గ్రామస్తులకు అవగాహన సదస్సు జలజీవన్ మిషన్‌లో భాగంగా ఉంగుటూరులో గ్రామ కార్యాచరణ ప్రణాళిక తయారీ గురించి నీరు పారిశుద్ధ్య కమిటీ సర్పంచ్ కె.వర ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ సామాజిక చిత్రపటం, నీటి వనరుల పటాలు, సీజనల్ పంటల పటాలు, గ్రామ భౌగోళిక అంశాలు, ప్రాథమిక డేటా గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖ హార్ట్ అమల సంస్థ జిల్లా ప్రాజెక్టు పర్యవేక్షణ కేంద్రం వారి పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు చేపట్టారు. ఎం.పి.డి.ఓ జి.ఎస్ వి శేషగిరిరావు మాట్లాడుతూ జలజీవన్ మిషన్‌తో నీటి సమస్యపోతుందన్నారు. సర్పంచ్ కె.వరప్రసాద్ మాట్లాడుతూ జలజీవన్ మిషన్ ద్వారా నీటి పైపులైన్ నిర్మాణం కొరకు రూ.33.00 లక్షలు మంజూరయ్యాయని, త్వరలో ఎమ్మెల్యే వంశీ సహాయసహకారాలతో పనులు పూర్తి చేస్తామని తెలిపారు. 25 ఏళ్ల క్రితం వేసిన సిమెంట్ (ఏ.సి) పైప్ లైన్ ప్రసుత్తం వినియోగించున్నామని, జీవన్ మిషన్‌తో నీటి పైపు లైన్ మంజూరైందని, గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా రూ.16.50 లక్షల విలువతో సి.సి డ్రైనేజి లు నిర్మాణం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీర్ భాష, జల్ జీవన్ మిషన్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రామ శేష చార్యులు, కోఆర్డినేటర్స్ జి. రామకృష్ణ, మండల కో ఆర్డినేటర్ శ్రీమతి కుమారి టి.అనురాధ, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

LOST OF PASSPORT

I, **VADDI RAMANJANEYULU, S/o. Panduranga Swamy** R/o. # 15-97, Prabhu Nagar, Poranki, Krishna Dist., A.P. I have lost my **Original Passport bearing No. F-8214861,** issued on **11-05-2006,** and expiring on **10-05-2016,** and same was lost on **07-01-2023,** while I am travelling from poranki to patamata by bus. I found that **my Original Passport was misplaced.** I, searched a lot but not found. So, I request the General Public, If any one found my passport please inform the same in above said address.

PUBLIC NOTICE

This is to inform the general Public that the following Property is under the Succession dispute, when Ac.1.00 situated in R.S.No.201/7 in Panukumadu Village, Unguturu Mandalam in the name of Vagamudi Leela Goutham, S/o. Late Guru Nagendhra Rao of the site boundaries **East:** Road, **South:** Rajulapati Danaya's Property, **West:** Property Belongs to Baldha Sai Jyothi, **North:** Sunkara Jagandham's Property and Ac. 00.13 cents situated in R.S.No.201/7 in Panukumadu Village, Unguturu Mandalam, in the name of Vagamudi Krishna Kumari, W/o. Late Gurunagendhra Rao **East:** Leela Goutham's Property, **South:** Rajulapali Danaya's Property, **West:** Road, **North:** Sunkara Jagandham's Property and House Site Ac. 0.12 Cents situated in R.S.No.89, Garapadu Village, Unguturu Mandalam, **East:** Road, **South:** Road, **West:** Changlamari Subba Rao Property, **North:** Dulla Satyanarayana's Property is under dispute is there any transactions made by any person is liable to be prosecuted, without intimating to me.

Sd/- V. Lakshmi Pushpa
Legal Cliamant: Vagamudi Lakshmipushpa, Cell: 79959 31470
YUVA RAJ NANNAM, Advocate
Andhra Pradesh High Court, O/o. Old Open House Garden
Opp. DGP Camp Office, Near City Civil Courts
Vijayawada, Cell: 91828 77377

సీపీఐ సానుభూతిపరులు సీహెచ్.కోటేశ్వరమ్మ మృతి

శ్రద్ధాంజలి ఘటించిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-విజయవాడ : సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్.కోటేశ్వరరావు సోదరుడు అమరజీవి సీహెచ్.మాలకొండయ్య సతీమణి కోటేశ్వరమ్మ(62) అనారోగ్యం కారణంగా హైదరాబాద్‌లోని హాస్పటల్‌లో వైద్యం చేయించుకుంటూ గురువారం తెల్లవారు జామున మృతి చెందారు. ఆమెకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. 10 నెలల క్రితం పెద్ద కుమారుడు కోటేశ్వరరావు మృతి చెందగా, 5 మాసాల క్రితం భర్త మాలకొండయ్య ఆకస్మికంగా మృతిచెందడం జరిగింది. కేవలం 10 నెలల కాలంలో ముగ్గురుని కోల్పోవటంతో ఆ కుటుంబం బంధు, మిత్రులు శోకసంద్రంలో మునిగి పోయారు. సీహెచ్.కోటేశ్వరమ్మ మరణవార్త తెలిసిన వెంటనే సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, మహిళా సమాఖ్య జిల్లా నాయకులు పంచదార్ల దుర్గాంబ, నాయకులు వీరయ్య, ఎల్.శివయ్య తదితరులు విజయవాడ పాయకాపురంలోని ఆమె స్వగృహానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆమె మృతికి సంతాపాన్ని ప్రకటించారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సాయంత్రం 5 గంటలకు అంతిమయాత్ర జరిపి పాయకాపురం స్మశాన వాటికలో అంత్యక్రియలు పూర్తి చేశారు.

KVB Karur Vysya Bank Smart way to bank

బందరురోడ్డు, విజయవాడ.

బంగారు నగల వేలం ప్రకటన

ఈ దిగువ తెలిపిన నగలను బ్యాంకు వారు బహిరంగ వేలం ద్వారా వేలం వేయ నిర్ణయించినారు కావున తెలియజేయడమైనది.

వేలం జరుగు స్థలము : ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్, బందరురోడ్డు బ్రాంచి, డోర్ నెం : 38-8-46, ఎం.జి.రోడ్డు, లబ్బీపేట, కృష్ణాజిల్లా, విజయవాడ-520010. ఫోన్స్ : 0866-2485702, 2487349

నగల తనిఖీ, సమయం : 31/01/2023 మ॥3-00 గం.ల నుండి మ॥ 3-30 గం.ల వరకు

వేలం జరుగు తేదీ, సమయం : 31/01/2023 మ॥ 3-45 గం.లకు.

వ. సం.	ఋణగ్రహీత పేరు & చిరునామా	ఖాతా నెం.	మొ॥ బరువు	నికర బరువు
1)	మామిడి కృష్ణమూర్తి, డోర్ నెం : 9-3-49/1 పోతిన అప్పన్న వీధి, కొత్తపేట, విజయవాడ - 520001.	1441802000011020	184.9	165.36
2)	కారుమూరి స్వర్ణకుమారి డోర్ నెం : 11-8-27, ఫస్ట్‌ఫ్లోర్, ముదిలి జగానందం వీధి, కొత్తపేట, విజయవాడ - 520001.	1441802000010361	126.85	123.55
3)	గాల అమరజ్యోతి డోర్ నెం : 19-109/1 ఎఫ్3, ఫస్ట్‌ఫ్లోర్, తరుస్ రెసిడెన్సీ, మురళీనగర్ కానూరు, విజయవాడ - 520007.	1441802000011340	137.85	131
4)	మొహమ్మద్ హుమయూన్ భాషా డోర్ నెం : 76-16-30/9ఎ, రెడ్డి కాలనీ, ఊర్మిళనగర్ కామకోటి నగర్, భవానీపురం విజయవాడ - 520012	1441802000010593	127.7	123
5)	మొహమ్మద్ హుమయూన్ భాషా డోర్ నెం : 76-16-30/9ఎ, రెడ్డి కాలనీ, ఊర్మిళనగర్ కామకోటి నగర్, భవానీపురం విజయవాడ - 520012	1441802000010613	121	118
6)	మొహమ్మద్ హ్యుమయ్యూన్ భాషా డోర్ నెం : 76-16-30/9ఎ, రెడ్డి కాలనీ, ఊర్మిళనగర్ కామకోటి నగర్, భవానీపురం విజయవాడ - 520012	1441802000010607	117.7	115
7)	నాగ వెంకట పవన్‌కుమార్ బొగ్గవరపు డోర్ నెం : 1-3/23-4/5ఎ, సిమెంట్ రోడ్, విద్యాధరపురం, విజయవాడ - 520012	1441802000011011	149	133.17
8)	ఏలేశ్వరపు నాగ కనక జగన్ మోహన్ రాజు 40-26-8, శ్రీ రామ్ నగర్, చంద్రమౌళీపురం, విజయవాడ - 520010.	1441802000011274	105.9	103.3
9)	పువ్వాడ లక్ష్మి 42-8-23, బ్లాక్ నెం : 32, అజిత్‌సింగ్ నగర్, విజయవాడ - 520015.	1441802000010452	100.9	96.1
10)	అవినాష్ ఎ జైన్ 11-2-30, సుబ్బారామయ్య వీధి, జెండా చెట్టు, విజయవాడ - 520001.	1441802000011331	229.7	196.95
11)	సంతోష్ చక్రవర్తి బి. సూర్యఎస్టేట్స్, డోర్ నెం : 1-39-2-19/ఎ, పిచ్చయ్య వీధి, లబ్బీపేట, విజయవాడ - 520010	1441802000010942	74.3	65.61
12)	సిరిశెట్టి నాగదుర్గరావు డోర్ నెం : 77-4/1-5, మూడవలైన్ ప్రకాష్ నగర్, విజయవాడ - 520015	1441802000010989	68.7	67.5
13)	సమ్మెట శ్రావణి సురేఖ 39-2-19ఎ/20 ప్రశాంత్ హాస్పటల్ రోడ్, లబ్బీపేట విజయవాడ - 520010.	1441802000010732	82.3	67.75
14)	అబ్బాబత్తుల అరుణ్‌కిషోర్ 29-26-103 ఎస్ఎఫ్-2, జగదం వారి వీధి సూర్యారావుపేట, విజయసూపర్ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ - 520002.	1441802000010302	67.5	62.3
15)	నామాల సురేష్ డోర్ నెం: 24-13-26ఎ, సంగాశెట్టి వారి వీధి, డీమార్ట్ వెనుక సైడ్, బావాజీ పేట, విజయవాడ - 520003	1441802000011299	62	56.5
16)	మూరినేని సాయికిషోర్ 5-6-59/3, భీమన్న వారి వీధి, టీపీ రోడ్, విజయవాడ - 520001.	1441802000010845	62.5	60.7
17)	కైతేపల్లి సురేష్‌బాబు 76-13-55ఎ, జోజి నగర్ 4వ లైన్, బాలఏసు చర్చి దగ్గర, భవానీపురం, విజయవాడ - 520012.	1441802000010911	52.3	51.26
18)	సంతోష్ చక్రవర్తి బి. సూర్యఎస్టేట్స్, డోర్ నెం : 1-39-2-19/ఎ, పిచ్చయ్య వీధి, లబ్బీపేట, విజయవాడ - 520010	1441802000010933	55.56	45.89
19)	సమ్మెట శ్రావణి సురేఖ 39-2-19ఎ/20 ప్రశాంత్ హాస్పటల్ రోడ్, లబ్బీపేట విజయవాడ - 520010.	1441802000010726	51.9	45.56
20)	గాల అమరజ్యోతి డోర్ నెం : 19-109/1 ఎఫ్3, ఫస్ట్‌ఫ్లోర్, తరుస్ రెసిడెన్సీ, మురళీనగర్ కానూరు, విజయవాడ - 520007.	1441802000011356	44.5	38.8
21)	కైతేపల్లి సురేష్‌బాబు 76-13-55ఎ, జోజి నగర్ 4వ లైన్, బాలఏసు చర్చి దగ్గర, భవానీపురం, విజయవాడ - 520012.	1441802000010891	37.88	37.88
22)	టి. విజయ్‌కుమార్ 21-9/1-10ఎల్, వి ఎం అర్ బిల్డింగ్, రాఘవా మస్తాన్ రోడ్, మధురనగర్, విజయవాడ , ఆంధ్రప్రదేశ్- 520011.	1441802000010839	33.2	31.95
23)	ఏ. పూర్ణచంద్రరావు 77-9/1-6, ప్రకాష్‌నగర్, విజయవాడ , ఆంధ్రప్రదేశ్- 520015.	1441802000011118	34.5	33.5
24)	కైతేపల్లి సురేష్‌బాబు 76-13-55ఎ, జోజి నగర్ 4వ లైన్, బాలఏసు చర్చి దగ్గర, భవానీపురం, విజయవాడ - 520012.	1441802000010902	23.67	23.67
25)	సాయల శివ కాసులు డోర్ నెం : 45-5, అప్పికట్ల, విజయవాడ ఆంధ్రప్రదేశ్- 521261.	1441802000010540	19.84	19.84
26)	అనం ఆర్ వి ఎస్ రామాంజనేయులు 42-3/1-103, రఘునాథరావు వీధి, విజయవాడ	1441802000010211	22.18	20.44
27)	పసుపులేటి వెంకటరావు 32-11-2/కెబి, ఆర్‌సీఎం చర్చి వీధి, ఫస్ట్ లైన్, మొగల్‌రాజపురం విజయవాడ - 520010	1441802000010681	19.37	18.3

ముఖ్య నియమ నిబంధనలు :

1) పైన తెలిపిన ఋణ గ్రహీతలకు గతంలో జారీచేసిన నోటీసులకు (అవి ఏ కారణము చేతనైనను తిరిగి వచ్చినను) దీనినే ఆఖరి నోటీసుగా భావించ వలసినది.
2) ఒక వేళ ఋణగ్రహీత మరణించినచో వారి వారసులకు కూడా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.
3) ధరావత్తును బ్యాంక్ వారిచే వేలం తేదీ మ॥ 3-30 గం.ల వరకు మాత్రమే స్వీకరించబడును.
4) విజయవంతమైన పాటదారుడు వేలం తేదీ మ॥ 4-00 గం.ల లోగా ధరావత్తు మినహా మిగిలిన పాట మొత్తమును చెల్లించి నగలను స్వంత బాధ్యత వహించి పొందవలెను.
5) నగల నాణ్యతను పాటకు ముందుగానే పాటదారుడు సరి చూసుకోవలెను. అందుకు బ్యాంక్ బాధ్యత వహించజాలదు.
6) ఏ విధమైన ముందస్తు ప్రకటన లేకుండానే వేలంను పాక్షికముగా గానీ పూర్తిగా గాని రద్దు చేయు అధికారము బ్యాంకుకు కలదు.
7) పాటదారుడు సరైన ఫోటో మరియు చిరునామా ఋజువులను ప్రాథమికముగా దాఖలు చేయుట తప్పనిసరి.
8) ఇతర పూర్తి నియమ నిబంధనల కొరకు పైన ఉదహరించిన బ్రాంచి నందు సంప్రదించగలరు.
9) అమ్మకపు పన్నును కొనుగోలుదారుడే భరించవలసి ఉంటుంది.

విజయవాడ 19-01-2023

ఇట్లు ది కరూర్ వైశ్యాబ్యాంక్ లిమిటెడ్., బ్రాంచి మేనేజర్

ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలి

సీపీఐ మండల కార్యదర్శి మేకల డేవిడ్ డిమాండ్

విశాలాంధ్ర-ఎ కొండూరు : ఎన్నికలముందు వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన నవరత్నాలలో భాగంగా పేదలందరికీ ఇళ్లు పేరుతో జగనన్న కాలనీలు ఇస్తానని, నివాస యోగ్యం కానీ భూములు ఎంచుకొని పేదలకు పట్టాలు ఇచ్చి సంవత్సరాలు గడిచినా ఇంతవరకు అధికారులు ఆ స్థలాలు ఎక్కడ ఉన్నాయో లబ్ధిదారులకు చూపించలేదని, ఇకనైనా వెంటనే చూపించాలని సీపీఐ మండల కార్యదర్శి మేకల డేవిడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని మత్రియా తండా గ్రామపంచాయతీలో పేదలకు జగనన్న పేరుతో ఇచ్చిన కాలనీ లబ్ధిదారులతో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాలనీ నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే రూ. 1.80 లక్షలు పెరిగిన ధరలతో పోల్చుకుంటే బేస్‌మెంట్‌కి కూడా సరిపోవని ఇల్లు నిర్మాణం జరగాలంటే కనీసం రూ.5 లక్షల అవుతుందని, లేదంటే అన్ని సదుపాయాలతో ప్రభుత్వమే ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని డేవిడ్ డిమాండ్ చేశారు.

గతప్రభుత్వం ఈ ప్రభుత్వం కూడా ఇళ్ళు లేని నిరుపేద కుటుంబాలవద్ద వేలకు వేలు కంట్రిబ్యూషన్ పేరుతో తీసుకొని టిడ్కో ఇళ్ళు నిర్మించిందని వాటిలో మౌలిక వసతులు కల్పించి వెంటనే లబ్ధిదారులకు అందించాలని, లేకపోతే బాధితులను సమీకరించి ఉద్యమం ఉధృతం చేస్తామని డేవిడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎస్కె కరీముల్లా, పంబీ మోహనరావు, ముచ్చింతల వెంకటేశ్వరరావు, బాధితులు బి చిట్టెమ్మ, పి లలిత, వేముల శివకుమార్, ఎమ్ వెంకటరమణ, మద్దిరాల ఆదిలక్ష్మి, ఎం వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ పోలీస్ కానిస్టేబుల్ మోడల్ పరీక్ష

విశాలాంధ్ర-విజయవాడ : అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు ఉపయోగ పడే విధంగా రాష్ట్రంలోని ప్రముఖ కోచింగ్ సెంటర్‌లలో బోధన చేస్తున్న అధ్యాపకుల ద్వారా ప్రశ్నాపత్రం రూపొందించి అభ్యర్థులకు ఉచితంగా మోడల్ పరీక్షను నిర్వహిస్తున్నట్లు ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు లంకా గోవిందరాజులు తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు భర్తీ చేయాలని ఏఐవైఎఫ్ అధ్వర్యంలో దశల వారీగా అనేక పోరాటాలు చేసిందన్నారు. అందులో భాగంగా రాష్ట్ర హోం మంత్రి, ప్రభుత్వ సలహాదారులు సజ్జలను కలవడంతో పాటు 'చలో విజయవాడ' కార్యక్రమాలు నిర్వహించి వయో పరిమితి పెంపుదల కోసం పోరాడి సాధించిన ఘనత ఏఐవైఎఫ్‌కు దక్కుతుందన్నారు. విజయవాడలోని పలు కోచింగ్ సెంటర్లో పెద్ద ఎత్తున అభ్యర్థులు పరీక్షకు హాజరైయ్యారని చెప్పారు.

35వ రోజుకు రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-వీరులపాడు: మండల కేంద్రాన్ని వీరులపాడు లోని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ 35వ రోజు రిలే నిరాహార దీక్షల్లో వీరులపాడు గ్రామ మహిళలు గురువారం పాల్గొన్నారు. 35వ రోజున రిలే నిరాహార దీక్షల్లో కన్నమాల మేరమ్మ, కామా మణి, పెరుమాళ్ళపల్లి సామ్రాజ్యం, పెరుమాళ్ళపల్లి జ్ఞానసుందరి,కట్ట శౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రం తరలింపు నిర్ణయం ప్రభుత్వం వెనక్కి తీసుకునే వరకు తమ నిరసనను రోజు రోజుకి ఉధృతం చేస్తామని తెలిపారు.

మేం ఎవ్వరికీ వ్యతిరేకులం కాదు : అయ్యన్న పాత్రుడు

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్) : పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు బొక్కల్లో దాక్కుని ఎన్నికలు వస్తున్నాయని మళ్లీ వస్తున్నారని మాకు అందరూ కావాలని తాము ఎవ్వరికీ వ్యతిరేకులం కాదని, మాకు అందరూ కావాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు అయ్యన్న పాత్రుడు అన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కష్టకాలంలో దూరంగా ఉన్నవాళ్లు కూడా బాగుండాలనే కోరుకుంటామని చెప్పారు. , పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా బీసీలు టీడీపీకి అండగానే ఉంటారన్నారు.. మాజీ మంత్రి ఘంటాపై అయ్యన్న పరోక్ష వ్యాఖ్యలు చేశారు. సాఫ్ట్ వేర్ కంపెనీ, హార్డ్ వేర్ కంపెనీలే కాదని అండర్ వేర్ కంపెనీలు కూడా పోతున్నాయని ఎద్దేవ చేశారు. జాకీ అండర్ వేర్ కంపెనీని కేటీఆర్ పట్టుకుపోయారని చెప్పారు. . రాజధాని లేని దిక్కుమాలిన రాష్ట్రంగా ఏపీ మిగిలిపోయిందన్నారే. పక్క రాష్ట్రం ఐటీ మంత్రి ఏం చేస్తున్నారో చూసి నేర్చుకోవాలని రాష్ట్ర మంత్రి అమర్నాథ్‌కు సూచించారు. .టీడీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉత్తరాంధ్ర ఇంఛార్జి బుద్ధ వెంకన్న మాట్లాడుతూ బీసీలైన మమ్మల్ని దూరం చేసేందుకు కొందరు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఎంత రెచ్చగొట్టినా మేం రెచ్చిపోమని ఆలోచనతోనే ఉంటాం అన్నారు. పార్టీని మళ్లీ అధికారంలోకి తెచ్చేది బీసీలైన తామే అన్నారు.

వినగడప సచివాలయం తనిఖీ

విశాలాంధ్ర-గంపలగూడెం : వినగడప సచివాలయాన్ని గురువారం ఎంపీడీఓ ఎర్రమల పిచ్చిరెడ్డి ఆకస్మికంగా తనిఖీ గావించారు. సచివాలయ సిబ్బంది, బయోమెట్రిక్ హాజరు, ఈ సేవా సర్వీసులు, మూమెంట్ రిజిస్టర్ మరియు సంక్షేమ పథకాల యొక్క క్యాలెండర్లు పరిశీలించారు .సకాలంలో బయోమెట్రిక్ హాజరు వేయాలని, రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని, సిబ్బందిని ఆదేశించారు.

ఆరుగురు ఉపాధ్యాయుల బదిలీ

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: పని విభజనలో భాగంగా విస్సన్నపేట మండలంలో ఆరుగురు ఉపాధ్యాయులను బదిలీ చేసినట్లు ఎంఈఓ సిహెచ్.రామకృష్ణ తెలిపారు. చంద్రుపట్ల ఎంపీయూపీ నుంచి జి.శ్రీనివాసరావు, గోదా రామారావులను విస్సన్నపేట జడ్పీ పాఠశాలకు బదిలీ చేశామన్నారు. తాతకుంట్ల ఎంపీయూపీ నుంచి జె.రత్నాకర్, పివి.అనిల్‌కుమార్‌లను నరసాపురం జడ్పీ పాఠశాలకు, కలగర ఎంపీయూపీలో పనిచేస్తున్న వి.లీలాకుమారి, ఎస్‌కె.ఇస్మాయిల్‌లను పుట్రేలలను పుట్రేల జడ్పీ ఉన్నతా పాఠశాలకు పంపామన్నారు. వారు వెంటనే తమకు కేటాయించిన విద్యాలయాల్లో త్వరలోనే బాధ్యతలు చేపట్టాలని ఆదేశించామన్నారు.

బడి విద్యుత్ బిల్లుల బాధ్యత హెచ్‌ఎంలదే...

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: ప్రభుత్వ పాఠశాలల్లో పెండింగ్ ఉన్న విద్యుత్ బిల్లుల చెల్లింపు బాధ్యత ఆయా బడుల హెచ్‌ఎంలదేనని విద్యాశాఖాధికారి సిహెచ్.రామకృష్ణ తెలిపారు. పాఠశాల నిర్వహణా నిధుల నుంచి ఈ బిల్లుల చెల్లింపు చేపట్టాలని ఆయన సూచించారు. గత ఏడాది డిసెంబరు నెలాఖరు నాటికి విస్సన్నపేట మండలవ్యాప్తంగా ఇప్పటికే రూ.4,78,397ల విద్యుత్ బకాయిలు పేరుకుపోయాయని పేర్కొంటూ విద్యుత్‌శాఖ అధికారులు విద్యాశాఖకు నోటీసులు జారీ చేశారు. దీనిపై స్పందించిన విద్యాశాఖాధికారి పైవిధంగా ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాలు పట్టించుకోకుండా బిల్లుల బకాయిలు తీర్చని హెచ్‌ఎంల జీతాల నుంచి బిల్లు మొత్తాన్ని వసూలు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు.

చెత్తశుద్ధి ప్లాంట్ల నిర్వహణకు పరికరాలు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: ఎరువుగా తయారుచేసేందుకు ఉపయోగపడని చెత్తను విద్యుత్ ద్వారా దగ్ధం చేసేందుకు అవసరమైన పరికరాలను ప్రభుత్వం విస్సన్నపేట మండలంలోని పలు పంచాయతీలకు సరఫరా చేసింది. మండలంలోని 12 పంచాయతీలకు 11 చేరుకోగా వీటిని త్వరలోనే వివిధ పంచాయతీలకు పంపిణీ చేయనున్నామని ఇన్‌చార్జి ఎంపీడీఓ ఎం.ఝాన్సీరాణి తెలిపారు.

45 మందికి కంటి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-రెడ్డిగూడెం : అభ్యుదయ యువశక్తి సంఘంలో గురువారం కంటి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు అ సంఘ అధ్యక్షులు చింతిరాల వెంకటేశ్వరరావు తెలిపారు. వైద్య శిబిరంలో వైద్యులు చింతిరాల ఫ్లొరెన్స్, పల్లెపం లక్ష్మీకుమారిలు పాల్గొని 45 మందికి వైద్య పరీక్షలు నిర్వహింగా వీరిలో 7 గురికి కంటి శుక్లములు ఉన్న విజయవాడ చైతన్య కంటి అసుపత్రికి రిఫర్ చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘం సెక్రటరి చింతిరాల సావిత్రి, కోశాధికారి తాలూరి ఝాన్సీ, సంఘ సభ్యులు సగ్గుర్తి వెంకట రావమ్మ, పాల్గొన్నారు.

పన్నుల వసూళ్ళపై స్పెషల్ డ్రైవ్

విశాలాంధ్ర-తిరువూరు: ఆంజనేయపురం సచివాలయంలో పన్నుల వసూళ్ళపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఖాయిలా పడ్డ ఇంటి పన్ను, నీటి పన్ను బకాయిలను చెల్లించి అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ మామిడి కుటుంబరావు కోరారు. జనవరి 31 లోపు నూరు శాతం పన్నులు వసూలు చేయాలని వాలెంటీర్లకి ఈవోపీఆర్డీ వెంకటరత్నం సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుడికి తాతయ్య సన్మానం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : టిడిపి జాతీయ కోశాధికారి జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పెనుగంచిప్రోలు గ్రామ పంచాయితిలో పారిశుధ్య కార్మీకుడిగా పనిచేస్తున్న ముచ్చు.వీరా రాఘవులును శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సన్మనం చేసి నూతన వస్త్రములను బహుకరించారు. సంక్రాంతి పండుగ రోజున మండల స్థాయిలో ఉత్తమ పారిశుద్ధ్య కర్మికుడి గా కలెక్టర్ తో సన్మానం పొందినాడు దానిని దృష్టిలో పెట్టుకొని తాతయ్య వీర రాఘవులు కు సన్మానం చేసినారు. ఈ కార్యక్రమములో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతరామయ్య, మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుదీర్ బాబు, తిరుపతమ్మ ఆలయ మాజీ చైర్మన్ లగడపాటి వెంకటేశ్వర్లు. నల్లపునేని. కొండ, మాదినేని.వెంకట్రావు. కాకాని బ్రహ్మం. నలమోలు నారాయణ. తదితరులు పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM

O.S. 649/2022

Between :

Grandhi Kameswara Rao ...Plaintiff

And

M/s. Sunlok Infra Pvt. Limited, Rep. by its Managing Director: Bommareddy Sunil Kanth Reddy and another ...Defendands

SUMMONS

To,

Defendant No.1:

M/s. Sunlok Infra Pvt. Limited, Rep. by its Managing Director Bommareddy Sunil Kanth Reddy, S/o. not known to the plaintiff, aged about 50 years, having its registered office at D.No.32-9-2C, Sivalayam Street, Mogalrajapuram, Vijayawada-520010.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you and another for recovery of suit amount and with subsequent interest and other reliefs and the suit stands posted to **06-02-2023** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **06-02-2023** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)

J. SURESH CHANDRA REDDY & R.V.A.N.A. KISHORE
Advocates
Visakhapatnam-17. **Cell: 9848159026**

రెయిన్‌బోలో అరుదైన శస్త్రచికిత్స

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : విజయవాడలోని రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్లోని వైద్యులు, నవజాత శిశువుకు అరుదైన, ప్రత్యేకమైన శస్త్రచికిత్స నిర్వహించారు. 900 గ్రాముల బరువుతో పుట్టిన ఎక్స్ట్రీమ్ ప్రీటర్మ్ బేబీకి పుట్టిన 3వ రోజున తాత్కాలిక పేస్మేకర్ ఆపరేషన్ చేశారు. రెండున్నర నెలల తర్వాత, పర్మినెంట్ పేస్‌మేకర్ ఇంప్లాంటేషన్‌తో శిశువు గుండెకు ఆపరేషన్ చేశారు. ఆపరేషన్ విజయవంతం అవ్వడం మాత్రమే కాకుండా, శిశువు హెమోడైనమిక్ స్థిరంగా ఉండటంతో ఇంటికి డిశ్చార్జ్ చేశామన్నారు. డాక్టర్ రామ్ ప్రసాద్, నియోనాటాలజిస్ట్, రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ మాట్లాడుతూ "మేము చాలా టెన్షన్ తో కూడిన క్లిష్టమైన దశను ఎదుర్కొన్నామన్నారు. బేబీ పరిస్థితిని తెలుసుకున్న తరువాత, రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్లోని బృందం అంతా కూడా ఈ కఠినమైన దశలో మాకు అండగా నిలిచిందన్నారు. మా బిడ్డను కాపాడిన డాక్టర్ రామ్ ప్రసాద్, డాక్టర్ ఉమా మిక్కిలినేని, డాక్టర్ సుమలతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. రెండున్నర నెలల చిన్నారి యొక్క తల్లిదండ్రులు. డాక్టర్ జ్యోతి ప్రకాష్ రెడ్డి - కన్సల్టెంట్ మరియు ఇంటర్వెన్షనల్ పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్, డాక్టర్ భరత్ సిద్దార్థ్ కన్సల్టెంట్ పీడియాట్రిక్ కార్డియాక్ సర్జన్, డాక్టర్ శివ ప్రసాద్- కన్సల్టెంట్ పీడియాట్రిక్ కార్డియాక్ సర్జన్ వైద్యుల బృందం తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

యోగి వేమన పద్యాలు సామాజిక చైతన్యానికి దోహదం : కలెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : సామాన్య పామరులకు కూడా అర్థమయ్యే భాషలో ప్రజాకవి, సంఘ సంస్కర్త, యోగి వేమన రచించిన పద్యాలు సామాజిక చైతన్యానికి ఎంతో దోహదపడుతున్నాయని ప్రతి ఒక్కరూ వేమన పద్యాలను అవపోసన పట్టాడం ద్వారా జీవిత సత్యాలను గుర్తెరగాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. యోగి వేమన జయంతి పురస్కరించుకుని గురువారం స్థానిక లెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16వ శతాబ్దంలో జన్మించిన యోగి వేమన రచించిన పద్యాలు సామాజిక చైతన్యాన్ని తీసుకువచ్చాయన్నారు. ఆయన రచించిన ఒక్కొక్క పద్యం ఒక్కో సందేశాన్ని ఇస్తుందన్నారు. 4 పంక్తుల్లో రచించిన పద్యంలో పూర్తి సారాంశాన్ని, వివరణను, నీతిని బోధిస్తాయని, వేదాంత సారాన్ని చిన్న పద్యంలో పొందుపర్చి పామరులకు అర్థమయ్యే రీతిలో ప్రబోధించి ప్రజాకవిగా ముద్ర వేసుకున్నారన్నారు. వేమన తన పద్యాల ద్వారా ఆత్మ సంస్కారాన్ని, కుల సంస్కారాన్ని, ఆర్థిక సంస్కారాన్ని ప్రబోధించాడని విశ్వద అంటే విశ్వకారకుడికి, అభిరామ అంటే ప్రియమైనవాడని, విశ్వదాభిరామ వినుర వేమ అర్థాన్నిచ్చే వేమన పద్యాలు తెలుగు భాషతో పాటు 10 భాషల్లో అనువదించడం వేమన పద్యాల విశిష్టతకు నిదర్శనమన్నారు. విద్యార్థులు ప్రతిరోజు ఒక వేమన పద్యాన్ని నేర్చుకులా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలని సూచించారు.

గవర్నర్‌పేట చోరీలో ఇద్దరి అరెస్టు

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: గవర్నర్‌పేట గోపాల్‌రెడ్డిరోడ్‌లో తాళంవేసి ఉన్న ఇంటిలో ఈనెల 14వ తేదీన జరిగిన చోరీ కేసులో అంతర్రాష్ట్ర దొంగలను నగర పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి సుమారు రూ. 25 లక్షల విలువైన 672 గ్రాముల బంగారు, 11 కేజీల 842 గ్రాముల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. క్రైం ఏడీసీపీ పి.వెంకట రత్నం తెలిపిన వివరాల ప్రకారం విజయనగరం జిల్లా రాజంటౌన్‌కు చెందిన వంతరం శివ కిషోర్ (54), విశాఖపట్నం, గోపాలపట్నం బలివాడ రమేష్ (48) నిందితులు ఇద్దరు వరసకు బంధువులు అవుతారు. వీరిలో వంతరం శివకిషోర్‌పై గతంలో దొంగతనాలు కేసులలో జైలుకు వెళ్లి వచ్చాడు. బలివాడ రమేష్‌పై ఒక హత్య కేసు ఉంది. వంతరం శివకిషోర్ జైలు నుండి విడుదలైన తరువాత కూడా తన జల్సాల కోసం ప్రదేశాలలో తిరుగుతూ తాళం వేసి ఉన్న ఇళ్ళను గమనించి చోరీలు చేస్తున్నాడు. ఇదే క్రమంలో ఈ నెలలో విశాఖపట్నం రైల్వే క్వాటర్స్ ఏరియాలో రెండు చోరీలు చేసి అక్కడ నుండి బస్సు ఎక్కి విజయవాడలో దిగి ఇక్కడ నేరం చేద్దామనే ఉద్దేశంతో గవర్నర్‌పేట గోపాల్‌రెడ్డిరోడ్ ఏరియాలో తిరుగుతున్న సమయంలో తాళం వేసి ఉన్న ఇంటిని గమనించి సుమారు రాత్రి ఒంటి గంట ప్రాంతంలో అతను గేటు తాళం పగలగొట్టి లోనికి ప్రవేశించి లోపల బీరువాలోని బంగారం, వెండి వస్తువులను తీసుకుని అక్కడ నుండి పారిపోయి వైజాగ్ వెళ్లి తన సమీప బంధువైన బలివాడ రమేష్‌కు విజయవాడలో ఒక ఇంటిలో దొంగతనం చేసి తీసుకువచ్చిన బంగారు వెండి వస్తువులు అని చెప్పి వాటిని అమ్మమని, అమ్మగా వచ్చిన డబ్బులను పంచుకుందాం అని చెప్పి అక్కడ నుండి రమేష్ చోరీ సొత్తు తీసుకుని విజయవాడ వచ్చి పాత ప్రభుత్వ ఆసుపత్రి వద్ద శివ కిషోర్‌ను కలువగా నువ్వు వీటిని పట్టుకుని ఇక్కడే ఉండు అని చెప్పి శివకిశోర్ కొన్ని బంగారపు వస్తువులను తీసుకుని అమ్మడానికి శివాలయం వీధికి వచ్చాడు. సమాచారం మేరకు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని శివాలయం వీధిలో అనుమానాస్పదంగా తిరుగుతున్న నిందితుడిని అదుపులోనికి అరెస్ట్ చేశారు. సీసీఎస్ పోలీసులను ఎన్టీఆర్ జిల్లా సీపీ కాంతి రాణా అభినందించారు.

నేషనల్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో సత్తా

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : ఈ నెల 12 నుంచి 14 వరకు హర్యానాలోని రిషికుల్ విద్యాపీట్‌లో నిర్వహించిన సీబిఎస్ఈ నేషనల్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో ఆంబిటస్ వరల్డ్ స్కూల్ విద్యార్థిని జశ్విత రోస్ తంటేపూడి కాంస్య పతకం సాధించినట్లు పాఠశాల ఈడుపుగంటి మానస తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో జశ్వితను, కోచ్ బి.రాజారమేష్‌ను ప్రత్యేకంగా అభినంధించి, మరిన్ని జాతీయస్థాయి పోటీలలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్లు, పాఠశాల కోఆర్డినేటర్ స్వాతిసక్సేనా, పాఠశాల వ్యాయామ విద్యావిభాగం కోఆర్డినేటర్ జి.విజయ్‌కుమార్, అధ్యాపకులు జశ్వితకు అభినందనలు తెలియజేశారు.

చిల్లకల్లులో మహిళ గ్రామ సభ

విశాలాంధ్ర-జగ్గయ్యపేట రూరల్ : జాతీయ బాలికా దినోత్సవం (జనవరి 24) సందర్భంగా, ఐసిడిఎస్ ప్రాజెక్టు చిల్లకల్లు పరిధిలోని చిల్లకల్లు గ్రామంలో మహిళా గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చిల్లకల్లు ఐసిడిఎస్ ఎసిడిపిఓ కె.గ్లోరి మాట్లాడుతూ బాల్యవివాహాలు, లింగవివక్షత, మహిళలపై హింస, అత్యాచారాలు, లైంగిక వేధింపులు మొదలగు విషయాలపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా పోలీసులు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్స్ మరియు తల్లులు పాల్గొన్నారు.

బాలికల రక్షణకు కృషి : కాకాని పద్మ

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : మండల సమైఖ్య కార్యాలయంలో గురువారం బేటీ బచావో బేటి పఢావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అంగన్వాడీ ప్రాజెక్ట్ అధికారి భాగ్య రేణుక సూపర్‌వైజర్ ఉషారాణి ఆదేశాలు మేరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల సమైక్య అధ్యక్షురాలు పద్మ. హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలను సంరక్షించుకోవడంతో పాటు, బాలికల అవశ్యకత ప్రాముఖ్యత అవగాహన చైతన్యాన్ని. పెంచేందుకు తమ వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు అదేవిధంగా ఆడపిల్లలందరూ చదువుకోవాలన్నారు 18 సంవత్సరాలు దాటిన తర్వాతనే వివాహం చేసుకోవాలని. ఆడపిల్లలను రక్షిద్దాం ,ఆడపిల్లలను ఎదగనిద్దామని నినాదంతో ముందుకు వెళ్దామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకాని సువర్చల, బి.నాగమణి, దామాల వాణి, విజయ, విమల, జయలక్ష్మి, భవాని, కల్పన, ఝాన్సీ, సునీత, రాజ్యలక్ష్మి, జ్యోతి, అంగన్వాడి కార్యకర్తలు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

శుద్ధిచేసిన కృష్ణా జలాలే లక్ష్యం : ఎమ్మెల్యే రక్షణనిధి

విశాలాంధ్ర-ఎ కొండూరు : మండలంలోని ఏ కొండూరు తండాలో గురువారం శుద్ధిచేసిన కృష్ణా జలాలను రెడ్డిగూడెం మండలం కుదపసొంపు నుండి ట్రాక్టర్ ట్యాంకర్ల ద్వారా గ్రామంలో ఏర్పాటు చేసిన సింటెక్స్ ట్యాంకులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ట్యాంకులలో శుద్ధమైన కృష్ణా జలాలను నింపుతారని ఆయన అన్నారు. జిల్లాలోని ప్రతి ఒక్కరు తాగునీరుగా వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. 15 ఏళ్లుగా ఈ మండలంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఉన్నారని, గత ప్రభుత్వ హయాంలో కనీసం కిడ్నీ బాధితుల వంక కూడా ఎవరు చూడలేదని సీఎం జగన్ ఎన్నికల హామీలలో భాగంగా శుద్ధమైన కృష్ణా జలాలను ఏ కొండూరు మండలానికి అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆయన అన్నారు. కిడ్నీ బాధితులు అందరికీ ఉచితంగా మందులు అందజేయడమే కాకుండా దయాలసిస్ బాధితులకు అంబులెన్స్ సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగిందని దయాలసిస్ బాధితులు అందరికీ నెలకు పదివేల రూపాయలు పెన్షన్ ఇస్తున్న ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని ఆయన అన్నారు అలానే మండలంలో ఉన్న ప్రతి గ్రామంలో బీపీ షుగర్ క్రియాటిన్ పరీక్షల్లో 25 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి వైద్య సిబ్బంది రక్త నమూనాలను సేకరించి పరీక్షలు చేయటం జరుగుతుందని రూ 38 కోట్లతో జలజీవన్ మిషన్ ద్వారా కృష్ణా జలాలను మండలంలోని ప్రతి ఇంటికి నీటి కుళాయిల ద్వారా త్వరలోనే అందిస్తామని అన్నారు. మండలంలో కిడ్నీ బాధితులకు ఏ సమస్య వచ్చిన బాధితులకు అటు ప్రతిపక్ష హోదాలను ఇటు అధికార పరంగాను అండగా ఉంటున్నామని ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి జడ్పిటిసి సభ్యులు భూక్య గనియ సర్పంచ్ సావిత్రి ఎంపీటీసీ చిట్టిబాబు కే.వైకుంఠరావు కే. చెన్నారావు. ఎమ్ . సాంబశివరావు జి . వెంకట్రావు. ఎంపీడీవో నాగేశ్వరరావు ఆర్డబ్ల్యూఎస్ డి ఈ శ్రీనివాసరావు ఆర్డబ్ల్యూఎస్ ఎ ఈ లక్ష్మి పి ఆర్ ఏ ఈ సాంబశివరావు పంచాయతీ కార్యదర్శి కే.టి రాజు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జెట్ ఫ్రైట్ లాజిస్టిక్స్లిమిటెడ్

రూ.37.70 కోట్ల రైట్స్ ఇష్యూ సబ్‌స్క్రిప్షన్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : సరుకు రవాణా సంస్థలలో ఒకటైన జెట్‌ఫ్రైట్ లాజిస్టిక్స్ లిమిటెడ్ రూ.37.70 కోట్ల రైట్స్ ఇష్యూను ప్రారంభించాలని యోచిస్తోంది. గోదాములకొనుగోలు,వర్కింగ్ క్యాపిటల్‌అవసరాలను తీర్చుకోవడం,కొత్త ప్రాంతాల్లోకిప్రవేశించడం,సాధారణ కార్పొరేట్ప్రయోజనాలతో సహా కంపెనీ విస్తరణ ప్రణాళికల కోసం ఈ నిధులను ఉపయోగించాలని కంపెనీయోచిస్తోంది.రైట్స్ ఎన్‌టైటిల్‌మెంట్ కోసం అర్హులైన ఈక్విటీ వాటాదారులను నిర్ణయించేందుకుకంపెనీ జనవరి 11 ను రికార్డు తేదీగానిర్ణయించింది. కంపెనీ రైట్స్ ఇష్యూ ధర ఒక్కో షేరుకు రూ.16.25గా ఉంది. జనవరి20న ప్రారంభమయ్యేరైట్స్ ఇష్యూ జనవరి 31న ముగుస్తుంది.

సరికొత్త మెన్స్ వేర్ కలెక్షన్ని లాంచ్ చేసిన యూరో

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : ఏడాది పండుగ కలెక్షన్తో మీ ముందుకు వచ్చింది యూరో. ఈ సరికొత్త కలెక్షన్లో మెర్సెజ్ పోలోస్, కోర్ట్ క్లబ్ అనే ఆసక్తికరమైన రేంజ్ ఫార్మల్ షర్టు, స్పోర్ట్స్ షర్ట్, టీ-షర్టు ఉన్నాయి. అంతేకాకుండా, సొగసైన ఆటో ఫ్లెక్స్ ట్రౌజర్లు మరియు ఆటో ప్రెస్ షర్టు కూడా ఉన్నాయి.ప్రముఖ అమెరికన్ ప్రొఫెషనల్ వేర్ బ్రాండ్ అయినటువంటి యూరో.. 1851 నుంచి మగవారి దుస్తులను రూపొందించడంలో కీలకపాత్ర పోషిస్తోంది. ఇది దేశంలోని మొట్టమొదటి ప్రీమియం అంతర్జాతీయ బ్రాండ్లలో ఒకటిగా గుర్తింపుపొంది 1993లో భారతదేశంలో ప్రారంభించబడింది. ప్రస్తుతం యూరోకి 200కి పైగా ఎక్స్‌క్లూజివ్ స్టోర్లు ఉన్నాయి. భారతదేశంలో 109 నగరాల్లో 1000కి పైగా మల్టీ-బ్రాండ్ అవుట్లెట్లలో ఈ బ్రాండ్ దుస్తులు అందుబాటులో ఉన్నాయి.

ఫ్లిప్‌కార్ట్ రిపబ్లిక్ డే స్పెషల్

విశాలాంధ్ర-విజయవాడ : స్వదేశీ ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ డిజిటల్ బీ2బీ మార్కెట్ ప్లేస్ ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్ తన సభ్యుల కోసం రిపబ్లిక్ డే స్పెషల్‌ను ప్రారంభించింది. 'మునాఫ్ కీ పెరేడ్' అనే థీమ్‌తో, ఆఫర్ వ్యవధిలో విస్తృతమైన ఉత్పత్తుల ఎంపికపై మునుపెన్నడూ చూడని డీల్‌లతో సభ్యుల లాభాలు, పొదుపులను పెంచాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈవెంట్ జనవరి 19 నుంచి 26వ తేది వరకు ఉంది. ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్ ఫిజికల్ స్టోర్‌లు, ఆన్‌లైన్ ఛానెల్‌లలో ప్రత్యక్ష ప్రసారమవుతుంది. అధిక లాభాలు, మరింత పొదుపులను అందించడంపై దృష్టి సారించి ఈ జాతీయ మెగా ఈవెంట్ వివిధ ఆకర్షణీయమైన ఆఫర్‌లు, డీల్‌లతో నిర్వహించబడుతుంది. ఇందులో '74 రిపబ్లిక్ డీల్స్', 'బ్రాండ్ బిల్ బస్టర్స్', మరెన్నింటిని వాక్-ఇన్, ఆన్‌లైన్ సభ్యుల కోసం ప్రత్యేకంగా రూపొందించినట్లు ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్ బిజినెస్ హెడ్ కోటేశ్వర్ ఎల్.ఎన్. తెలిపారు.

2న జిల్లా సీనియర్ సాఫ్ట్ టెన్నిస్ జట్ల ఎంపికలు

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : కృష్ణాజిల్లా సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 22 తేదీన జిల్లా సీనియర్ సాఫ్ట్ టెన్నిస్ జట్ల ఎంపికలు ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలోని టెన్నిస్ కాంప్లెక్స్ లో నిర్వహిస్తున్నట్లు జిల్లా సంఘ కార్యదర్శి డి.దిలీప్ కుమార్ తెలిపారు. ఎంపికైన జట్లు ఫిబ్రవరి 11, 12 తేదీల్లో కడపలో జరుగనున్న రాష్ట్రస్థాయి సీనియర్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్షిప్ మరియు రాష్ట్ర జట్ల ఎంపికల్లో పాల్గొంటాయన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు 22వ తేదీ ఉదయం 7.30 గంటలకు జన్మదిన ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీతో పాటు నాలుగు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలతో హాజరుకావాలని పేర్కొన్నారు.

గొల్లనపల్లి హైస్కూల్ పరిశీలించిన పీఎం రాష్ట పరిశీలకులు

విశాలాంధ్ర-గన్నవరం : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొల్లనపల్లిని సందర్శించిన పి.ఎం. రాష్ట్ర పరిశీలకులు పీఎం స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా కార్యక్రమంలో భాగంగా పాఠశాలల ఎంపికకు రాష్ట్ర పరిశీలకులు మరియు స్పెషల్ ఆఫీసర్ సాయిరాం మరియు సమగ్ర శిక్ష ఏ.ఎమ్.ఓ కృష్ణా ఆర్. శ్యాంసుందర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొల్లనపల్లిలో మనబడి నాడు నేడు ఫేజ్ వన్ లో కల్పించిన సౌకర్యాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. పదవ తరగతి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి. ఉపాధ్యాయులతో టీచర్ డైరీలు లెసన్ ప్లాన్లు సి.డి, గ్రేడ్ విద్యార్థులకు నిర్వహించవలసిన ప్రత్యేక తరగతులకు ప్రణాళికలను సిద్ధం చేసుకొనడానికి తగు సూచనలు చేశారు. జగనన్న గోరుముద్ద మెనూ పరిశీలించి నిర్వహణ తీరును అభినందించారు. పాఠశాల పచ్చదనం, పరిశుభ్రత నిర్వహణ లో ప్రధానోపాధ్యాయిని ప్రశంసించారు.

ఎన్‌టిఆర్ వర్ధంతిని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు : మాజీ ఎమ్మెల్యే రావి

విశాలాంధ్ర - గుడివాడ : అన్న ఎన్టీఆర్‌కు ఘన నివాళులు అర్పించేందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలను మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్న నందమూరి తారకరామరావు 27వ వర్ధంతి కార్యక్రమాలను ఘనవిజయం చేసిన టిడిపి కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్టీఆర్ టు ఎన్టీఆర్ పేరుతో నాగవరప్పాడు సెంటర్ నుండి ఎన్టీఆర్ స్టేడియం వరకు నిర్వహించిన పాదయాత్రలో అశేషంగా పాల్గొన్న తెలుగు యువతకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ, రూరల్ మండలాల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, నాయకులు పాల్గొన్నారు.

అన్నదానం అభినందనీయం : దుక్కిపాటి

విశాలాంధ్ర-గుడివాడ : శాంతం నిమిత్తం అన్నదానం కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని వైకాపా రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్ అన్నారు. గురువారం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న రామలమం వద్ద భారీ అన్నసమారాధన వైకాపా రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత 78సం॥లుగా ధనుర్మాస మహెూత్సవ కార్యక్రమాలను నెల రోజుల పాటు వైభవంగా నిర్వహించిన్న కమిటీ సభులను అభినందించారు. శాంతి నిమిత్తం అన్నదాన సుమారు 10వేల మందికి అందిచడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, లారీ అసోసియేషన్ నాయకులు గుత్తా శివరామకృష్ణ (చంటి), ఉత్సవ కమిటీ కన్వీనర్ డొక్కు రామచంద్రరావు (రాంబాబు), దారపురెడ్డి వెంకన్న, ఎస్.సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మట్టి తోలకాలను అడ్డుకున్న జనసైనికులు

విశాలాంధ్ర-అవనిగడ్డ : మండల పరిధిలోని దక్షిణ చిరువోల్లంకలో గత రెండు రోజుల నుండి అక్రమంగా మట్టి తరలిస్తున్నారని వస్తున్న వార్తల నేపథ్యంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు ఆధ్వర్యంలో గురువారం దక్షిణ చిరువోల్లంక గ్రామానికి వెళ్ళి మట్టి తరలిస్తున్న ట్రాక్టర్‌లను అడ్డుకున్నారు. రెవెన్యూ సిబ్బంది అక్కడికి చేరుకోగా జగనన్న కాలనీలోకి మట్టి త్రోలుతుంటే జనసైనికులు అడ్డుకున్నారని గ్రామ సర్పంచ్ సుబ్రహ్మణ్యం తెలిపారు. గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడటంతో రెవెన్యూ సిబ్బంది, పోలీస్‌లు రంగ ప్రవేశం చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. ఈ సంఘటనపై జనసైనికులు కలెక్టర్‌కు అర్జీ సమర్పించేందుకు తరలి వెళ్లారు.

వైఎస్సార్ ఆసరా, చేయూతతో ఉపాధి

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత పథకాల ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతులకు పాడి గేదలను పంపిణీ చేసి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లాకు చెందిన రైతులు, స్వయం సహాయక సంఘాల మహిళలకు గురువారం కంకిపాడు మార్కెట్ యార్డులో కలెక్టర్ పాడిగేదలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతాంగాన్ని, స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత పథకాలను ప్రవేశపెట్టి ప్రతి పేదవాడికి ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు.

చిరువ్యాపారులు, మహిళలు, రైతులు వారి అవసరాల నిమిత్తం ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల బారిన పడకూడదనే ఉద్దేశంతో పాడి గేదలను పంపిణీ చేసి తద్వారా వచ్చే ఆదాయంతో అవసరాలను తీర్చుకోవాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. డీఆర్‌డీఏ ద్వారా జిల్లాలో 4వేల మంది లబ్దిదారులకు పాడి శువులను పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. జనవరి నెలాఖరుకు 2వేల మంది లబ్దిదారులకు పాడి పశువులను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నామని, ఇందులో భాగంగా గంపలగూడెం, రెడ్డిగూడెం, వీరుళ్ళపాడు, జి.కొండూరు మండలాల లబ్దిదారులకు పాడి గేదలను పంపిణీ చేస్తున్నామన్నారు. పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలనే లక్ష్యంతో లబ్దిదారులు వారికి అనువైన గ్రామంలో ఉండి పంపిణీ చేయనున్న గేద పాల దిగుబడిని 2రోజుల పాటు పరిశీలించి పశుసంవర్థక శాఖాధికారులు నిర్దేశించిన మేరకు గేదలను కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

రైతులు పాల ఉత్పత్తులను అమూల్ పాల సేకరణ కేంద్రాల్లో విక్రయించి గిట్టుబాటు ధర పొందేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఫిబ్రవరి నెలాఖరుకు 4వేల పాడి పశువులను పంపిణీ చేసే లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. లబ్దిదారులు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కే.శ్రీనివాస్, పశుసంవర్థక శాఖ జేడీ విద్యాసాగర్, జెడ్పీటీసీ బీ.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

విస్సన్నపేట టీడీపీ అధ్యక్షునిగా మర్రిబోయిన

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట పట్టణ టీడీపీ అధ్యక్షునిగా మర్రిబోయిన వెంకటేశ్వరరావు(చిన్నోడు)ను ఆపార్టీ కార్యకర్తలు ఎన్నుకున్నారు. జిల్లా నాయకులు నెక్కళపు శ్రీనివాసరావు, నెక్కళపు వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించగా, పట్టణపార్టీ అధ్యక్ష ఎన్నిక నిర్వహించాలంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. దీంతో ఎన్నిక చేపట్టి, వెంకటేశ్వరరావు ఎన్నికైనట్లు ప్రకటించారు. మిగిలిన కార్యవర్గం యధాతథంగా కొనసాగుతుందని వివరించారు. కార్యక్రమంలో పలువురు మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సంఘసంస్కర్త వేమన జయంతి

విశాలాంధ్ర-తిరువూరు: సులభరీతిలో పద్యాలు రచించి పండిత పామరులను సైతం మెప్పించిన తెలుగుకవి, సంఘసంస్కర్త యోగివేమన జయంతి స్థానిక గ్రంథాలయంలో గురువారం నిర్వహించారు. లైబ్రేరియన్ పద్మావతి పాఠకులతో కలిసి వేమన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అద్భుతమైన కవిత్వం, మానవ విలువలు, తెలుగు సంగతులను తన పద్యాల్లో ఇమిడ్చి, సామాజిక చైతన్యం కలిగించిన గొప్ప కవి యోగి వేమన అని గ్రంథ పాలకులు పద్మావతి తెలిపారు. అసిస్టెంట్ లైబ్రేరియన్ జే శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు నియమాలు పాటించాలి: ఎస్ఐ సోమేశ్వరరావు

విశాలాంధ్ర-వీరులపాడు: వాహనదారులు భద్రతా నియమాలు పాటించకపోతే వారి కుటుంబాలు రోడ్డున పడతాయని, ప్రతి ఒక్కరూ కచ్చితంగా భద్రత నియమాలు పాటించాలని వీరులపాడు మండల ఎస్సై

సోమేశ్వరరావు ప్రజలకు సూచించారు. భద్రత వారోత్సవాల్లో భాగంగా పెద్దాపురం గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనాలకు ఇన్సూరెన్స్ తప్పనిసరి అని ప్రజలకు అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడిపి వారి జీవితాలే కాకుండా ఎదుటి వారి జీవితాలు కూడా రోడ్డును పడతాయని, మద్యం సేవించి వాహనాలు నడపటం శిక్షార్హమని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీకి చెందిన ఖాళీ స్థలాల లీజుకు టెండర్లు ఆహ్వానం

విశాలాంధ్ర-విజయవాడ : ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోన్-2 పరిధిలో గుర్తించిన 28 ఖాళీ స్థలాలను ఓస్-15 స్కీంలో భాగంగా 15 సంవత్సరాల కాలపరిమితి ప్రాతిపదికన లీజుకు ఇచ్చేందుకు టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు జోన్-2 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాకినాడ జిల్లాలో (5), కోనసీమ జిల్లాలో (1), తూర్పుగోదావరి జిల్లాలో (1), ఏలూరు జిల్లాలో (4), పశ్చిమ గోదావరి జిల్లాలో(4), కృష్ణాజిల్లాలో (6), ఎన్టీఆర్ జిల్లాలో((7) ఉన్నాయని పేర్కొన్నారు. ఈ స్కీంకు సంబంధించి ప్రీ-బీడ్ మీటింగ్ శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు విజయవాడలోని ఆర్టీసీ మెయిన్ కాన్ఫరెన్స్ హాల్‌లో జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలు తెలియజేయటంతో పాటు సందేహాలు నివృత్తి చేసుకుని ఈ టెండర్ల ప్రక్రియలో పాల్గొనాలని కోరారు.

నేటి నుంచి ఆహ్వాన నాటిక పోటీలు

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : కొండపల్లి లోని నాగార్జున కళా పరిషత్ ప్రాంగణం(రవీంద్ర భారతి స్కూల్) నందు సుంకర టి కృష్ణ మెమోరియల్ ఆధ్వర్యంలో జనవరి 20,21,22 వ తేదీలలో ఆహ్వాన నాటికల పోటీలు నిర్వహిస్తున్నామని నాగార్జున కళా పరిషత్ అధ్యక్షులు దేవినేని కిషోర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 20న సాయంత్రం 6 గంటలకు రమేష్ హాస్పిటల్ మేనేజ్మెంట్ కన్సల్టెంట్ ఎం.సి.దాస్, ప్రముఖ సినీ నటులు జీవా ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమం ప్రారంభిస్తారని పేర్కొన్నారు. మొదటి రోజు మల్లాది క్రియేషన్స్ హైదరాబాద్ వారి "అమెరికా అల్లుడు" నాటిక, ది అమెచ్యూర్ డ్రమెటిక్ అసోసియేషన్ చిలకలూరిపేట వారి "అలితో సరదాగా" నాటిక,21న కళాంజలి హైదరాబాద్ వారి మనిషి మంచోడే నాటిక . యంగ్ థియేటర్స్ ఆర్గనైజేషన్ విజయవాడ వారి " అనుకున్నది ఒకటి అయ్యింది" ఇంకొకటి నాటిక,ప్రదర్శించబడ తాయని, 22 న పండు క్రియేషన్స్ కొప్పోలు ఒంగోలు వారి " పక్కింటి మొగుడు" నాటిక ప్రదర్శించబడుతుందని వివరించారు. అనంతరం జరిగే ముగింపు సభలో బహుమతులు అందచేయబడతాయని పేర్కొన్నారు.

ప్రభుత్వ పథకాలు ఎటువంటి ఫలితాన్ని ఇవ్వడం లేదు

విశాలాంధ్ర-అవనిగడ్డ : పాఠశాలలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ఎటువంటి ఫలితాన్ని ఇవ్వడం లేదని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఎద్దెవా చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను భోదిస్తున్నాం అంటూ ప్రచారం చేస్తున్న కేవలం ఆర్భటంగానే కనిపిస్తుందని నేడు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు తెలుగు రాకపోవడం అంకెలు కూడా తెలియకపోడం భాదాకర విషయం అన్నారు. రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు ఎంతగా దిగజారిపోయాయో, యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషనల్ బోర్డ్ వెల్లడి చేసిందన్నారు. మాతృ భాష తెలుగును చదవడంలో ఏపి విద్యార్థులు వెనుకపడిపోవడమే కాకుండా జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంగ్లీషు మీడియం విద్యార్థులు ఇంగ్లీషులో చిన్న అక్షరాలను సహితం గుర్తించలేని స్థితిలో ఉన్నారని లెక్కల్లో కూడా తీసివేతలు, భాగాహారాలు ఎలాచేయాలో తెలియని విద్యార్థులు అధిక సంఖ్యలో ఉన్నారని ఆ నివేదిక తెలియజేసిందన్నారు. దీనిబట్టి రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ఏ తీరులో ఉందో అర్థమవుతుందని ప్రభుత్వం తెలుగు అక్షరాలు రాని జాతిని తయారు చేస్తుంటే తెలుగు ఎలా బ్రతుకుతుందో ప్రభుత్వానికి భకాలూదే తెలుగు పెద్దలు విడమర్చి చెప్పాలన్నారు. ఇటూ ఆంగ్లమూ, అటూ తెలుగు రాని పరిస్థితి విద్యా వ్యవస్థ కల్పిస్తే భవిష్యత్ తరాల పురోగమనం గురించి ఆలోచిస్తే భయమేస్తుందన్నారు. పరిపూర్ణ జ్ఞానవంతులుగా విద్యార్థులను తీర్చిదిద్దవలసిన విద్యా విధానం రూపకల్పన చేయకుండా విద్యా వేత్తల అభిప్రాయాలకు విలువ ఇవ్వకుండా జగన్‌మోహన్‌రెడ్డి బుర్రలో పుట్టిన ఆలోచనలను అమలు చేసేందుకు అధికారులు పూనుకోవడమే ఈ అస్తవ్యవస్థకు కారణమాన్నారు. ఉపాధ్యాయులు అంటే ప్రభుత్వానికి గౌరవం లేదని విద్యా విధాన రూపకల్పనలో వారికి భాగస్వామ్యం కల్పించలేదని పాఠశాలలో ప్రవేశపెట్టిన విధానాల వల్ల ఎటువంటి ఫలితాలు వస్తున్నాయో, తెలుసుకునే ప్రయత్నాలు అసలు చేయడంలేదని రాష్ట్రంలో దీనికి పర్యవేక్షించే అధికారులు కూడా కరువైయారు అన్నారు. ఆసరా వంటి సంస్థల విద్యా వార్షిక నివేదికలు చూసి అయిన దిద్దుబాటు చర్యలు చేపడతారో , మొండిగా తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్ళే అని అంటారో వేచి చూడలని మండలి చెప్పారు.

సంక్షేమ పథకాల అమలులో దేశానికి ఆదర్శం

విశాలాంధ్ర-అవనిగడ్డ : సంక్షేమ పథకాల అమలులో దేశానికే ఆదర్శనీయంగా రాష్ట్రముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి నిలిచారని శాసన సభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. మండల పరిధిలోని వేకనూరు సచివాలయం పరిధిలో ఎం.ఎల్.ఎ సింహాద్రి గురువారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఇంటింటికి వెళ్ళి జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను అందిస్తూ మాట్లాడారు. జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని, గతంలో ఎన్నడూ లేని విధంగా మంత్రులు, ఎం.ఎల్.ఎ లను ఏ ముఖ్యమంత్రి పంపని విధంగా ప్రజలలోకి పంపుతూ, మంచిగా సేవ చేసే ముఖ్యంత్రిని ఎన్నుకోవాలని, మంచి జరిగితేనే జగన్‌మోహన్ రెడ్డిని ఆదరించాలని, దమ్ముగా చెప్పే సి.ఎం. గతంలో ఎవరూ లేరని రమేష్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి తుంగల సుమతీ, జడ్.పి.టి.సి చింతలపూడి లక్ష్మీనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు రేపల్లె శ్రీనివాసరావు, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, గ్రామ పార్టీ కన్వీనర్ తుంగల వేణుగోపాలకృష్ణ, వేకనూరు ఎం.పి.టి.సి వర్రె నరేష్, ఇన్‌చార్జ్ ఎం.పి.డి.ఓ పి శైలజా కుమారి , సచివాలయ సిబ్బంది వాలంటీర్స్, వై.సి.పి నాయకులు తదితరులు పాల్గోన్నారు.

ఆర్టీసీ ఎండీకి వినతి పత్రాల వెల్లువ

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఏ.పి.ఎస్.ఆర్.టి.సి మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకాతిరుమలరావుకు పలువురు నేతలు వినతి పత్రం సమర్పించారు. గురువారం ఆర్.టి.సి డిపో పరిశీలనార్థం అవనిగడ్డకు వచ్చిన ఎం.డి కి జన సేన పార్టీ మండల అధ్యక్షులు గుడివాక శేషుబాబు, ఎం.పి.టి.సి బొప్పన బాను, పలువురు జనసైనుకులు కలిసి బస్ స్టాండ్ నుండి ప్రధాన రహదారి వరకు సిసి రోడ్ నిర్మించేందుకు నిధులు మంజూరు చేసి రహదారి అభివృద్ధికి సహకరించాలని కోరారు. తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు ఎం.డి ని మర్యాదపూర్వకంగా కలిసి, బస్‌స్టాండ్ ఆవరణలో రోడ్డు మరమత్తులు చేయాలని కోరి, అవనిగడ్డ నుండి చెన్నై, బెంగలూర్ సూదీర ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించాలని, నాగాయలంక నుండి చీరాలకు బస్సు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలసి వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మాజీ ఉపసర్పంచ్ ఘంటశాల రాజమోహన్, బండె రాఘవ, భావదేవరపల్లి సర్పంచ్ మండలి ఉదయ భాస్కర్, యలవర్తి చిన్న, బర్మాశ్రీను , గుడివాక నరహరి, రేపల్లె అంకినీడు పాల్గోన్నారు. ఏ.పి.ఎస్.ఆర్.టి.సి రాష్ట్ర విశ్రాంత కార్మికుల కో- ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ మండలి వెంకటేశ్వరరావు ఎం.డి కి పలు డిమాండ్‌లు కలిగిన వినతి పత్రాన్ని అందచేశారు.

ఎల్ఐసిని ప్రైవేటుపరం చేస్తే దేశానికి ఆర్థిక భారం

-ఐసీఈయూ మచిలీపట్నం డివిజన్ సంయుక్త కార్యదర్శి ఎస్.ఎం.కె.ప్రసాద్

-ప్రైవేటు కంపెనీలను జాతీయం ఆర్డినెన్స్ ఇచ్చిన రోజును పురస్కరించుకొని కార్యాలయాల ఎదుట ఉద్యోగుల నిరసన

విశాలాంధ్ర-విజయవాడ : ప్రభుత్వరంగ సంస్థ అయిన ఎల్ఐసిని ప్రైవేటుపరం చేయాలని చూస్తున్న కేంద్రం ఇప్పటికైనా తన ప్రయత్నాన్ని విరమించుకోవాలని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ మచిలీపట్నం డివిజన్ సంయుక్త కార్యదర్శి ఎస్.ఎం.కె.ప్రసాద్ డిమాండ్ చేశారు. 1956లో జనవరి 19న ఆనాటి కేంద్రప్రభుత్వం 245 ప్రైవేటు కంపెనీలను జాతీయం చేస్తూ ఆర్డినెన్స్ ప్రకటించిన రోజును పురస్కరించుకొని 'ప్రజల ధనం.. ప్రజల కొరకే' అనే నినాదంతో భవానీపురంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో ఉన్న రెండు ఎల్.ఐ.సి. కార్యాలయాల్లో గురువారం మధ్యాహ్న భోజన విరామం సమయంలో కేంద్రం తీరును వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్.ఎం.కె.ప్రసాద్ మాట్లాడుతూ.. జాతీయం చేయబడ్డ ఎల్ఐసి గత 67ఏళ్లుగా ప్రజల విశ్వాసాన్ని చూరగొని రూ.100 కోట్ల ప్రభుత్వ పెట్టుబడికి లాభాల్లో భాగంగా ప్రతి ఏడాది సుమారుగా రూ.31వేల కోట్లను డివిడెండ్‌గా ప్రభుత్వానికి చెల్లిస్తుందని తెలిపారు. ఎల్ఐసిని ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్(ఐపీఓ) పేరుతో షేర్ మార్కెట్‌లో ప్రవేశపెట్టి నిర్వీర్యం చేయడానికి కేంద్రప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తరపున కూడా ఖండిస్తున్నట్లు కలకత్తాలో ఇటీవల జరిగిన ఆలిండియా మహాసభల ద్వారా హెచ్చరించి తీర్మానం చేయడం జరిగిందని గుర్తుచేశారు. నేడు ఎల్.ఐ.సి. ఫండ్ దాదాపుగా రూ.35లక్షల కోట్లు ఉండగా దానిని కేంద్రప్రభుత్వం రూ.11లక్షల కోట్లు (కేవలం మూడో వంతు మాత్రమే) చూపించి షేర్ మార్కెట్‌లోకి వెళ్లిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ భవానీపురం శాఖ కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాబోయే కాలంలో మరింత పెట్టుబడి షేర్ మార్కెట్‌కు తరలించకూడదని, ఎల్.ఐ.సి.ని ప్రభుత్వరంగ సంస్థగానే కొనసాగించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు వి.వి.ఎస్.ఎస్.సాయి, ఆర్.వి.శ్రీనివాసరావు, కార్యదర్శులు గుర్రం శ్రీనివాస్, రాజశేఖర్, రెండు కార్యాలయాల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.